మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

క్రిస్మస్ శుభాకాంక్షలు

బుధవారం WEDNESDAY 25.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 200 || వెల (Price) రూ.6.50

క్రిస్మస్

బుధవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 5-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 10-30 వరకు. నక్షత్రం: చిత్త పగలు 3-22 వరకు. వర్జ్యం: రాత్రి 9-38 నుంచి రాత్రి 11-25 వరకు. రాహుకాలం: పగలు 12-16 నుంచి పగలు 1-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-54 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: ఉదయం 8-08 నుంచి ఉదయం 9-57 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మణిపూర్ గవర్నర్‌గా అజయ్ భల్లా

మిజోరం గవర్నర్‌గా ఆర్మీ మాజీ చీఫ్ వీకే సింగ్

ఒడిశాకు హరిబాబు.. బీహార్‌కు ఆరిఫ్ బదిలీ

›7

సూర్యుడిని ముద్దాడిన 'పార్కర్'

గంటకు 7 లక్షల కి.మీ. వేగంతో 21 సార్లు సౌర ప్రదక్షిణ

›7

క్రైమ్ రేట్‌లో సైబర్‌బాద్!

ఏడాదిలో 64 శాతం పెరిగిన నేరాలు

122 శాతం పెరిగిన సైబర్ మోసాలు

భారీగా పెరిగిన డిజిటల్ అరెస్టులు

సైబర్ నేరాల కారణంగా 793 కోట్ల నష్టం

2024 వార్షిక నివేదికను విడుదల చేసిన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్‌లో నేరాలు భారీగా పెరిగాయి. నిరుటితో పోలిస్తే ఈసారి క్రైం రేట్ ఏకంగా 64 శాతం పెరిగి 14,830 కేసులు అధికంగా నమోదయ్యాయి. 2023లో 22,859 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 37,689 కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో సైబర్ నేరాలలో 122 శాతం పెరుగుదల నమోదైంది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి మంగళవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ›6వ పేజీలో

ఎగవేసిన బోనస్ 1,561 కోట్లు!

సన్నాలకు సున్నా చుట్టిన సర్కార్

అన్ని వడ్లకు బోనస్ ఇస్తామని తీరా సన్నాలకే ప్రకటన

కొన్న ధాన్యానికే క్వింటాలుకు 500 చెల్లిస్తామని హామీ

ప్రభుత్వం కొంటానన్న సన్నవడ్లు 50 లక్షల టన్నులు

చివరికి కొనుగోలు చేసింది కేవలం 18 లక్షల టన్నులే

పూర్తిగా కొని ఉంటే రైతులకు దక్కేది 2500 కోట్లు

దక్కింది 939 కోట్లు.. దాంట్లో 348 కోట్లు బకాయే

ముగింపు దశకు వానకాలం ధాన్యం కొనుగోళ్లు ›2

156 లక్షల టన్నుల ఉత్పత్తిపై ప్రభుత్వం గొప్పలు

కొన్నది 47 లక్షల టన్నులే.. మిగతాదంతా ప్రైవేటుకే

తొలినుంచీ కొనుగోళ్లను సీరియస్‌గా తీస్కోని సర్కారు

ఈ వానకాలంలో సాగైన వరి విస్తీర్ణం **66.78** లక్షల ఎకరాలు

ఉత్పత్తి అయిన ధాన్యం **156.26** లక్షల టన్నులు

ఈ నెల 24వ తేదీ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం **47 లక్షల టన్నులు**

పండిన ధాన్యంలో కొనుగోలు చేసింది కేవలం **30%**

సన్నాల కొనుగోలు లక్ష్యం 50 లక్షల టన్నులు

కొనుగోలు చేసిన సన్నాలు 18.78 లక్షల టన్నులు

లక్ష్యంలో సన్నాల కొనుగోలు 37.56 శాతమే

సర్కారు లక్ష్యం ప్రకారం రైతులకు రావాల్సిన బోనస్ 2500 కోట్లు

కొన్న ధాన్యానికి చెల్లిస్తున్న బోనస్ 939 కోట్లు

ఇందులో ఇప్పటి వరకు ఇచ్చింది 591 కోట్లు

ఈ లెక్కన ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన బోనస్ 1561 కోట్లు

అల్లు అర్జున్.. ఆంధ్రా వెళ్లిపో!

ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యాపారాలు చేసుకో

పగటివేషాలు వేసుకునే నువ్వు మాట్లాడ్తవా?

మహిళ చనిపోతే నరబలి అయిందంటవా?

నువ్వు మనిషివేనా? మానవత్వం ఉందా?

సీఎంను విమర్శిస్తే సినిమాలు ఆడనివ్వం

కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హెచ్చరిక

డిచ్‌పల్లి, డిసెంబర్ 24: 'ఖబర్దార్.. అల్లు అర్జున్. నువ్వు ఆంధ్రోడివి. బతకడానికి ఇక్కడికి వచ్చినవ్. ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యాపారం చేసుకో. లేకపోతే ఆంధ్రకు వెళ్లిపో' అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతిరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను అల్లు అర్జున్ వక్రీకరిస్తున్నాడని, ఇలాగే చేస్తే తెలంగాణలో సినిమాలు ఆడనివ్వబోమని స్పష్టంచేశారు. మంగళవారం నిజామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అల్లు అర్జున్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ సినీ పరిశ్రమకు వ్యతిరేకం కాదు. హైదరాబాద్‌లో సినీ ఇండస్ట్రీకి స్థలాలిచ్చి, అన్ని ప్రోత్సాహకాలిచ్చింది. కానీ ఒక అమాయకురాలైన తల్లి చనిపోయి, ఆమె కొడుకు దవాఖానలో ఉంటే వాళ్లను ఎవరూ పలుకరించలేదు. కానీ ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్తే అందరూ పరామర్శిస్తుండ్రు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కాబట్టి ఏ11గా పెట్టింది. దాన్ని వక్రీకరించి ముఖ్యమంత్రి మీద ఏదో మాట్లాడుతుండు. అల్లు అర్జున్ జాగ్రత్త. నువ్వు పగటి వేషగాడివి. వేషాలు వేసుకుని బతికే వాడివి. చెత్త సినిమా ›5వ పేజీలో

టీవీ లైవ్‌లో కాంగ్రెస్ నేత దాదాగిరి

- నా పేరెందుకు తీసినవ్.. ఏమనుకుంటున్నవ్?
- జాతీయ మీడియా లైవ్ డిబేట్‌లో ఉండగా క్రిశాంక్‌కు ఫోన్‌చేసి బెదిరించిన రెడ్డి శ్రీనివాస్
- అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న కొడంగల్ కాంగ్రెస్ నేత
- ఎందుకు దాడి చేశావని అడిగితే తిట్ల దండకం
- కాంగ్రెస్ తీరుపై జాతీయ మీడియా అసహనం
- భావ ప్రకటనాస్వేచ్ఛను హరిస్తున్నదని ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'నీ సంగతి చూస్త.. ఏమనుకుంటున్నవ్ నువ్వు.. నా పేరెందుకు తీసినవ్? నీ గురించి తెల్వదనుకుంటున్నవా?' అని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌ను బెదించాడు రెడ్డి శ్రీనివాస్. యూత్ కాంగ్రెస్ నేత, కొడంగల్‌వాసి అయిన అతడు అల్లు అర్జున్ ఇంటిపై దాడిచేసిన కేసులో ప్రధాన నిందితుడు. మంగళవారం సాయంత్రం రిపబ్లిక్ టీవీ చానల్‌లో ప్రైమ్‌టైమ్ లైవ్ చర్చ ›6వ పేజీలో

కేసీఆర్ ఫొటో పేజీ చించేసి!

'తారీఖుల్లో తెలంగాణ' పుస్తకం విక్రయం

రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వాకం

హైదరాబాద్, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : చరిత్ర అంటే చెరిపివేయలేని వాస్తవం. చరిత్రలో భాగమయ్యే వారు చాలా అరుదు. కొంత మంది మాత్రమే పుస్తకాలకు రచనా వస్తువవుతారు. చరిత్ర సృష్టించిన వారిగా చరిత్రలో నిలిచిపోతారు. దీనిని ఎవరూ మార్చలేరు. మార్చడం ఎవరి తరం కాదు. ఇది మన పెద్దలు తరచూ చెప్పే మాటలు. కానీ ఈ మాటలను చెవికెక్కించుకోకుండా పుస్తకాల్లో పేజీలను చించివేస్తే చరిత్రను చెరిపివేసినట్టేనన్న భ్రమల్లో కాంగ్రెస్ సర్కారు ›3వ పేజీలో

ఇటీవల తండ్రిని కోల్పోయిన నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని పరామర్శించేందుకు ఒకే కారులో బయల్దేరిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్

సాయిరెడ్డి కేసులో అరెస్టులేవి?

ఎఫ్ఐఆర్ ఎక్కడ? సూసైడ్‌నోట్‌కు మించి ఆధారం కావాలా?

50 మంది విద్యార్థుల మరణాలకు బాధ్యులెవరు?

సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నరు

రాష్ట్ర సమస్యలపై అసెంబ్లీలో చర్చించే టైమ్ లేదా?

ఇప్పుడు ఎన్నికలు పెడితే కాంగ్రెస్‌కు డిపాజిట్ రాదు

ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

ముఖ్యమంత్రి సోదరుడైతే కేసు పెట్టరా? రైతులనేమో జైల్లో వేస్తరా? ›3

4 గంటలపాటు అల్లు అర్జున్ విచారణ

చిక్కడపల్లి పోలీసుల ప్రశ్నలకు బన్నీ సమాధానాలు ›5

వాహనం లోయలోపడి ఐదుగురు జవాన్ల దుర్మరణం

మరో ఐదుగురికి గాయాలు

జమ్మూ పూంఛ్‌లో దుర్ఘటన

›7

బట్టలూడదీసి.. మూత్రం పోసి

బర్త్‌డే పార్టీలో దళిత బాలుడిపై అమానుషం ›7

అవమానంతో ఆత్మహత్య

ఉత్తరప్రదేశ్‌లో దారుణం